తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నారాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

19 ఆగస్టు 2025

సంపుటి : 368

సంచిక : 2

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవు

### రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి

- బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు
- బీసీ రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సీఎం





**హైదరాబాద్,**
బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని

-మిగతా 2 లో

## ప్రధానిని కలిసి శుభాన్షు శుక్లా..

### అభినందించిన మోదీ



**న్యూఢిల్లీ,**
ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా తన అంతరిక్షయానం గురించి ప్రధానికి వివరించారు. మోదీ శుక్లాను ఆలింగనం చేసుకొని అభినందించారు. ఆయన సాధించిన విజయాన్ని ప్రశంసించారు. అనంతరం శుక్లా తన అంతరిక్ష ప్రయాణం,

-మిగతా 2 లో

## ఇదో చెత్త సర్కార్

- ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్**
తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు,

-మిగతా 2 లో



## చేనేతలపై జీఎస్టీని ఎత్తేయండి

- జీఎస్టీతో కుదేలయిన చేనేత రంగం
- ప్రధాని మోడీకి మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్,**
చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. జిఎస్టీ భారంతో చేనేత కుదేలయ్యిందన్నారు. చేనేతలను ఆదుకునేందుకుప్రోత్సహించాల్సి ఉందన్నారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత

-మిగతా 2 లో

## సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

### దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగణన

- సచివాలయం ఎదురుగా సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహం
- డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్,**
సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర

-మిగతా 2 లో



## పాకిస్థాన్ ఒక డంపర్ ట్రక్కు.. ఢీకొట్టిందంటే..

- భారత్ మెర్సిడెజ్ బెంజ్
- రెండు ఢీకొట్టుకుంటే ఏమవుతుందో మీరే ఊహించుకోండి
- పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ప్రేలాపనలు..!

**న్యూఢిల్లీ,**
ఆపరేషన్ సిందూర్ తర్వాత పోయిన పరువును తిరిగి దక్కించుకునేందుకు పాకిస్థాన్ నేతలు, ఆర్మీ ఉన్నతాధికారులు నోటికొచ్చిన ప్రేలాపనలు చేస్తున్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ తమ దేశాన్ని డంపర్ ట్రక్కు తో పోల్చాడు. భారత్‌ను మెర్సిడెజ్ బెంజ్ అన్నాడు. రెండు ఢీకొట్టుకుంటే ఏమవుతుందో మీరే ఊహించుకోండి అంటూ తలబిరుసు వ్యాఖ్యలు చేశాడు.మూడు నెలల క్రితం సౌదీ ప్రతినిధుల బృందం సమక్షంలో అసిమ మునీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ విషయాన్ని తాజాగా పాకిస్థాన్ ఇంటీరియర్ మినిస్టర్ మొహసిన్ నఖ్వీ వెల్లడించారు. ఆ సమయంలో మునీర్ మాటలు విని సౌదీ బృందం మౌనంగా ఉండిపోయిందని తెలిపారు. కాగా సౌదీకి చెందిన ఓ ప్రతినిధుల బృందం మే నెల మధ్యలో పాకిస్థాన్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా వారు భారత్‌తో ఘర్షణ విషయంలో ఇస్లామాబాద్‌కు సలహా ఇచ్చే ప్రయత్నం

-మిగతా 2 లో



## అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

- వాయుగుండంగా మారనున్నట్లు వెల్లడి
- మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్

**హైదరాబాద్,**
అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడురోజులు రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. మంగళవారం వరకు వాయుగుండంగా మారి మధ్యాహ్నం వరకు దక్షిణ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

-మిగతా 2 లో



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ..?


- బీజేపీ వ్యూహాన్ని తిప్పికొట్టాలని విపక్ష కూటమి

**న్యూఢిల్లీ**
వచ్చే నెల 9న జరిగే ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్‌డీఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67)ను తమ అభ్యర్థిగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎంపిక చేసినట్టు కూటమికి నేతృత్వం వహిస్తున్న బీజేపీ ఆదివారం వెల్లడించింది.అయితే, విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానే విపక్ష కూటమి పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తమిళనాడుకు చెందని డీఎంకే పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివ పేరును ఆ పార్టీ ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుతం డీఎంకే కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని

-మిగతా 2 లో

## కూకట్‌పల్లిలో దారుణ హత్య

- ఒంటరి బాలికను హత్య చేసిన దుండగులు




**హైదరాబాద్,**
కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న కూతుర్ని అత్యంత పాశవికంగా చంపేసి పరారయ్యారు దుండగులు. కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీ-న చేరుకున్నారు. పోలీసులు చెబుతున్న

-మిగతా 2 లో

## వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించండి

### కేంద్రానికి సుప్రీంకోర్టు సూచన



**న్యూఢిల్లీ,**
శిక్షణ సమయంలో దివ్యాంగులై కోలుకున్న క్యాడెట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్ర ప్రభుత్వం, భద్రతా దళాలు తమ స్పందన తెలియజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వారిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. వారిని డెస్క్ జాబ్ లేక రక్షణ సేవలకు సంబంధించిన ఇతర విధుల్లోకి తీసుకునేలా ఏదైనా పథకాన్ని తీసుకువచ్చే యోచన చేయాలని చెప్పింది.వివిధ సైనిక సంస్థల్లోని క్యాడెట్ల పరిస్థితలను అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా తీసుకుని విచారణ జరిపింది. వారికి మరణం, వైకల్యం వంటివి సంభవిస్తే బీమా రక్షణ

-మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవు

(మొదటి తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

(మొదటి తరువాయి)

ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క కోరారు. బహుజన బిడ్డలు భవిష్యత్తులో ఫలాలు పొందేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని డిప్యూటీ సీఎం కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట మార్గం, పోరాట స్ఫూర్తి అందరికీ గుర్తుకు వచ్చే విధంగా సెక్రటేరియట్ ముందు భాగాన విగ్రహం ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సెక్రటేరియట్ ఎదురుగా పాపన్న విగ్రహ ఏర్పాటు-కు స్థలం కేటాయించడం స్ఫూర్తిదాయకం అన్నారు. సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది అన్నారు. ఏమీ లేని రోజుల్లోనే పాపన్న అన్ని కులాలను కలుపుకొని అనుకున్నది సాధించారు వారి మార్గంలో మనందరం అడుగులు వేయాలి అన్నారు. విగ్రహ ఏర్పాటు-, సెక్రటేరియట్ ఎదురుగా స్థలాన్ని ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టు-బడి పని చేసింది కొన్ని రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రచారం చేస్తున్నాయి, వారికి స్పష్టంగా సందేశం ఇవ్వడం కోసం నిలబడిన ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టు-కొని కాపాడాలి అన్నారు.

# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

తెలంగాణకు మూడు రోజులు రెయిన్ అలర్ట్ జారీ చేసింది భారత వాతావరణ శాఖ. ప్రస్తుతం వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రుతుపవన ద్రోణి, ఉపరితల ఆవర్తనం కారణంగా వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. భారీ నుంచి అతి భారీ, అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. భద్రాద్రి, మహబూబాబాద్ ,ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉండటంతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, హన్మకొండ, కామారెడ్డి, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నిర్మల్, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులు అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది. సిద్దిపేట జిల్లాలోని గౌరారంలో రికార్డ్ స్థాయిలో 23.6 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సిద్దిపేటలోని ములుగులో 18.65 సెం.మీ మెదక్ లోని ఇస్లాంపూర్ లో 17.95, కామారెడ్డిలోని పిట్లం లో 17.5 , యాదాద్రి భువనగిరి లోని అడ్డగూడూరు లో 16.48 సంగారెడ్డిలోని కంగ్టి లో 16.9 సెంటీ-మీటర్ల అతి భారీ వర్షపాతం నమోదు అయ్యింది. యాదాద్రి భువనగిరి 16.4 , కామారెడ్డి 16 నిజామాబాద్ 13 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. తెలంగాణ వ్యాప్తంగా 29 ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ లోని హైదర్ నగర్ 4.5 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. మల్కాజిగిరిలో 4.4, కూకట్ పల్లి 4.3 కాప్రా శేర్లింగంపల్లి 4.2 , కుత్బుల్లాపూర్, అల్వాల్,బీహెచ్ఇఎల్ , రామచంద్రపురం 4 సెం.మీ. నేరేడె మెట్, ఉప్పల్ మల్లాపూర్ గాజులరామారం, లింగంపల్లి, మౌలాలి , ముషీరాబాద్ ,సఫిల్గుడా షేక్ పేట,బంజారా హిల్స్ పటాన్ చెరు, చందానగర్, ఖైరతాబాద్ బోరబండ మూడు సెంటీ-మీటర్ల వర్ష పాతం నమోదయ్యింది.

# కూకట్‌పల్లిలో దారుణ హత్య

(మొదటి తరువాయి)

వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని
తెలిపారు. చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు- అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు- సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించండి

(మొదటి తరువాయి)

కల్పించే అంశాన్ని పరిశీలించాలని, ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని కూడా పెంచాలని పేర్కొంది. గతంలో ఉన్నతస్థాయి సైనిక సంస్థలైన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ మిలిటరీ అకాడమీ లాంటి వాటిల్లో శిక్షణ పొందిన క్యాడెట్ల సమస్యలపై వచ్చిన మీడియా కథనం ఆధారంగా ఈ విచారణ జరిగింది. ఆ మీడియా కథనం ప్రకారం.. 1985 నుంచి వైద్యపరమైన కారణాలతో 500 మంది క్యాడెట్లు విధులకు దూరమయ్యారు. వారికి వస్తున్న ఎక్స్‌గ్రేషియాకు, ఖర్చుపెడుతున్న వైద్య బిల్లులకు పొంతన లేదు. దాంతో సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సుమోటోగా తీసుకుని విచారిస్తోంది.

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి

# అభ్యర్థిగా తిరుచ్చి శివ..?

(మొదటి తరువాయి)

ఎన్‌డీయే ప్రకటించడంతో, అదే తమిళనాడు నుంచి డీఎంకే అభ్యర్థిని దించడం ద్వారా బీజేపీ వ్యూహాన్ని తిప్పికొట్టాలని విపక్ష కూటమి భావిస్తోంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# నైజీరియాలో బోల్తా పడిన పడవ

## - 40మంది గల్లంతు



**నైజీరియా**

నైజీరియాలో జరిగిన పడవ ప్రమాదంలో 40 మందికి పైగా గల్లంతయ్యారని ఆ దేశ అత్యవసర సంస్థ తెలిపింది. ఆదివారం (ఆగస్టు 17) నైజీరియాలోని వాయువ్య సోకోటో రాష్ట్రంలోని ఒక ప్రసిద్ధ మార్కెట్‌కు 50 మందిని తీసుకెళ్తున్న పడవ బోల్తా పడింది. ఈ పడవ ప్రమాదంలో 40 మంది గల్లంతయ్యారని ఆ దేశ అత్యవసర సంస్థ తెలిపింది. ప్రమాదంలో పది మందిని రక్షించామని జాతీయ అత్యవసర నిర్వహణ సంస్థ అధిపతి జుబైదర్ ఉమర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్లో ఎక్స్ లో ఒక ప్రకటనలో తెలిపారు. గల్లంతైన వారి ఆచూకి కోసం స్థానిక అధికారులు, అత్యవసర రక్షణ దళంతో కలిసి గాలింపు చర్యల్లో పాల్గొంటున్నట్లు ఏజెన్సీ తెలిపింది. మూడు వారాల క్రితం, ఉత్తర-మధ్య నైజీరియాలోని నైజర్ రాష్ట్రంలో సుమారు 100 మంది ప్రయాణికులతో ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడి కనీసం 13 మంది మరణించారు. అనేక మంది గల్లంతయ్యారు.

# ప్రధానిని కలిసి శుభాన్షు శుక్లా..

(మొదటి తరువాయి)

అనుభవాలను మోదీకి చెప్పారు. శుక్లా ఆదివారం భారత్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, ఇస్రో చీఫ్ వీ నారాయణన్ సహా పెద్ద సంఖ్యలో జనం శుభాన్షు శుక్లాకు స్వాగతం తెలిపేందుకు వచ్చారు. శుక్లా భార్య కామ్నా, కుమారుడు కియాష్ సైతం విమానాశ్రయానికి వచ్చారు. దాదాపు ఏడాది తర్వాత శుభాన్షు భారత్‌కు వచ్చాడు. ఐఎస్ఎస్‌ఐకు వెళ్లేందుకు అమెరికాలోనే దాదాపు ఏడాది పాటు శిక్షణ పొందాడు. ఆక్సియం-4 మిషన్‌కు బ్యాకప్‌గా ఎంపికైన గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ సైతం శుభాన్షుతో కలిసి స్వదేశానికి చేరుకున్నాడు. శుభాన్షు సోమవారం ప్రధానిని మోదీని కలువగా.. ఆ తర్వాత తన స్వస్థలం లక్నోకు వెళ్లనున్నారు. ఆగస్టు 22-23 తేదీల్లో జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి ఢిల్లీకి చేరుకుంటారు. కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చ చేసింది. శుభాన్షు భారతదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఈ చర్చను చేపట్టింది. లోక్‌సభలో జరగనున్న చర్చ సందర్భంగా కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడారు 2047 నాటికి చంద్రుడిపై కాలుమోపి.. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తామన్నారు. ఇదిలా ఉండగా.. ఆక్సియం మిషన్‌ల భాగంగా శుక్లా జూన్ 235న ఫ్లోరిడా నుంచి బయలుదేరి.. జులై 15న భూమికి తిరిగి వచ్చాడు. మరో ముగ్గురు వ్యోమగాములు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోజ్ (పోలాండ్), టిబోర్ కాపు (హంగేరీ)లతో కలిసి 18 రోజుల పాటు ఐఎస్ఎస్‌లో గడిపారు. మిషన్‌లో శుభాన్షు 60కి పైగా ప్రయోగాలు, 20 ఔట్రీచ్ సెషన్‌లను నిర్వహించారు.

# ఇదో చెత్త సర్కార్

(మొదటి తరువాయి)

చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# చేనేతలపై జీఎస్టీని ఎత్తేయండి

(మొదటి తరువాయి)

ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటం తోపాటు- నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు. అందం, నాణ్యత, సృజనాత్మకతకు అద్దం పట్టే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట చీరలు, సిద్ధిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ డబుల్ క్లాత్ చెద్దర్లు, ఇతర
చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. వీటిలో ఆరు రకాల ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదయ్యాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 23,046 మంది చేనేత కార్మికులు, 34,569 మంది అనుబంధ కార్మికులు ఈ రంగంలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ముడి సరకుల ధరలు పెరగడం, పవర్‌లూమ్, మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారు చేయడంతో మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారు చేసే నేత కార్మికులకు గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. దీనికి తోడు 5 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుంది. కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోంది.

# పాకిస్థాన్ ఒక డంపర్ ట్రక్కు.. ఢీకొట్టిందంటే..

(మొదటి తరువాయి)

చేశారు. దాంతో పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ కలుగజేసుకుని.. 'భారత్ ఓ మెరుస్తున్న మెర్సిడెస్ బెంజ్ లాంటిది. కానీ మేం రాళ్లతో నిండిన డంపర్ ట్రక్కు లాంటి వాళ్లం. రెండూ ఢీకొంటే ఏమవుతుందో వూహించుకోండి' అని వ్యాఖ్యానించాడు. అంటే ట్రక్కు ఢీకొంటే కారు నుజ్జునుజ్జు అవుతుంది అనే ఉద్దేశంలో మునీర్ ఈ ప్రేలాపన చేశాడు. ఆ సమయంలో సౌదీ ప్రతినిధుల బృందం మౌనంగా ఉండిపోయింది. ఈ విషయాన్ని లాహోర్‌లో జరిగిన ఓ సెమినార్‌లో పాక్ మంత్రి నఖ్వీ వెల్లడించారు. ఇదే మంత్రి ఆపరేషన్ సిందూర్ సమయంలో మాట్లాడుతూ.. ఒక్క భారత క్షిపణి కూడా తమ దేశ భూభాగాన్ని తాకలేదని పచ్చి అబద్ధం చెప్పారు. ఇదిలావుంటే ఇటీవల అమెరికాలోని టంపాలో జరిగిన ఓ ప్రైవేటు విందులో కూడా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ డంపర్ ట్రక్కు వ్యాఖ్యలు చేశాడు. అయితే మునీర్ సొంత దేశాన్ని డంపర్ ట్రక్కుతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో నవ్వుపాలయ్యాయి.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు





**-జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు**
**-అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ**
**-మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు18(తరంగాలు) ఖమ్మం:** ఇటీవల రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో ఆదివారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్,వాహన తనిఖీలు చేపట్టారు.అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేశారు.వారికీ న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు పడేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్,ప్రమాద సంకేత సూచిక బోర్డులు,స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు.జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్,హెల్మెట్ ధరించకపోవడం,మద్యం మత్తులో డ్రైవ్,త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ & డ్రైవ్ తనిఖీలు,హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు.ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు,ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని,ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్? పెట్టాలని అదేశించారు.ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని,రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకోట్టడం జరుగుతోందని,దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు.ఈ ఏడాది జనవరి నుండి ఆగస్టు 17వ తేదీ వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 10,141 మంది వాహనదారులు పట్టుబడ్డారు.వారిపై పోలీసులు వివిధ కోర్టుల్లో ఛార్జ్షీట్లు దాఖలు చేశారు.ఈ ఏడాది ఏడు నెలలలో టూ,త్రీ వీలర్స్,4 వీలర్స్, ట్రాక్టర్లు,టెంపోలు, టిప్పర్లు,బస్సు,లారీలు తదితర 607 రోడ్డు ప్రమాదాలు సంభవించగా,225మంది మృతిచెందగా,526 మంది గాయపడ్డారని వివరించారు.ఇందులో 150 ద్విచక వాహన ప్రమాదల్లో 69మంది మృతి చెందారు.

# కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ పూజలు





**గణపురం ఆగస్టు 18, తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం చివరి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందీశ్వరునికి పూలమాలలు సమర్పించి వార్షికోత్సవం సందర్భంగా పూజ లు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సిఐ నరేష్ కుమార్ ను కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# అర్హులైన ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం బాధాకరం

**మాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు18(తరంగాలు) ఖమ్మం :కొనిజర్ల :** స్థానిక మండల కేంద్రంలోని రామనరసయ్య నగర్ గ్రామానికి చెందిన తడికిమల్ల నాగేశ్వరరావు లక్ష్మి కుటుంబం గత 25 సంవత్సరాల నుంచి ఇదే గ్రామంలో వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకానికి మేము అర్హులైనప్పటికీ ఇల్లును నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేని మాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.మా యొక్క సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కి, మా స్థానిక వైరా ఎమ్మెల్యే ని కోరుకుంటున్నాము .ఇందిరమ్మ ఇల్లు మొదటి సర్వేలోని మా పేరు ఉందని స్థానిక ఎండిఓ సర్వే చేశారని అన్నారు.అయినప్పటికీ మొదటి ప్రాధాన్యత మాకు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.పుట్టుకతోనే వికలాంగులమైన ఆత్మ ధైర్యంతో బతుకుతూ అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని ఎదుర్కొంటూ జీవిస్తున్నామని తెలియజేశారు గత 25 సంవత్సరాలుగా రేకుల షెడ్డులాగా నిర్మించుకొని ఇద్దరు చిన్నపిల్లలతో ఇదే ఇంట్లో ఉంటున్నామని కలెక్టర్, వైరా ఎమ్మెల్యే మా యొక్క సమస్యను పరిష్కరించాలని అర్హులైన మాకు ఇందిరమ్మ ఇళ్లను పథకానికి అందజేయాలని కోరారు.మా గ్రామంలో దాదాపు 20 కుటుంబాల వరకు ఇలా రేకుల షెడ్యూలు నిర్మించుకొని జీవిస్తున్నారని అన్నారు.అర్హులను గుర్తించి ఈ పథకాన్ని అందజేయాలని వారు కోరారు.

# అజ్మీర తండాలో ప్రత్యేక వైద్య శిబిరం

**-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం చేస్తున్న వైద్యాధికారులు...**



**పాలేరు ఆర్సీ,18ఆగస్టు (తరంగాలు)** తిరుమలయపాలెం మండలం అజ్మీర తండా, రాకాసి తండాలలో ముందస్తు చర్యలలో భాగంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తత చేస్తూ, ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందిస్తున్న పల్లె దవాఖాన వైద్యాధికారులు. ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రస్తుతము ఉన్న పరిస్థితుల రీత్యా వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, శుభ్రత పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తున్నారు. డెంగ్యూ,మలేరియా, విష జ్వరాల లాంటివి ప్రబలకుండా తండాలలో తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. నిత్యం ప్రజల చెంతనే ఉంటూ వైద్య పరంగా ఇల్లు ఇల్లు తిరుగుతూ ఎక్కడ కూడా దోమలు నిల్వ ఉండకుండా ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న పల్లె దవఖాన సిబ్బంది .గత సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ ఏరియాలో డెంగ్యూ మలేరియా ప్రబలకుండా ముందస్తు చర్యలు చేస్తున్నారు. వీరితోపాటు గ్రామపంచాయతీ సెక్రటరీ కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామ పంచాయతీలో బ్లీచింగ్,,ఫాగింగ్ లాంటి ప్రత్యేకమైన కార్యక్రమాలు చేస్తూ ఎలాంటి విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు ఏ మాత్రం చిన్న జ్వరం ఉన్నా డెంగ్యూ ఫీట్ల ద్వారా పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన ఔషధాలు సమకూరుస్తూ గ్రామాలలో సేవలు చేస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచనలు చేస్తున్నారు. ఏదైనా చిన్నపాటి ఇబ్బంది కలిగినా కానీ ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచనలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహమాన్, హెచ్ ఈ ఓ రామయ్య, ఏఎన్ఎం నాగవేణి, సీత, అనిత, ఎం ఎల్ హెచ్ పి, ఆశా వర్కర్లు. తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రుగొండకు రాక

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు18 (తరంగాలు) ఉమ్మడి ఖమ్మం జిల్లా** ఆగస్టు 21న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చంద్రుగొండ మండలం పరిధిలోని బెండాలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు ఎం.ఎల్.ఏ లు జారె ఆదినారాయణ, మాలోత్ రాందాస్ నాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు,మట్టా రాగమయి, తెల్లం వెంకట్ రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లు చంద్రుగొండలో ఇందిరమ్మ గృహప్రవేశం, సిఎం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.బెండాలపాడులో సిఎం చే ప్రారంభించనున్న ఇందిరమ్మ గృహాలను,పైలాన్ నిర్మాణపు పనులను,చంద్రుగొండలో జరిగే బహిరంగ సభ పనులను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి,వూగంటి గోపాల్ రావు,పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, చింతలపూడి రాజశేఖర్, వై. వెంకటేశ్వరరావు (రిటైర్డ్ ఏడీఈ) తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 18, (తరంగాలు):** మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రడపాక ప్రణయ్ ఆధ్వర్యంలో జఫర్గడ్ మండలం ఎబి తండా శివారులో ఉన్న ఫామ్ హౌస్ లో సోషల్ మీడియా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ షోషల్ మీడియా కోఆర్డినేటర్ నీలం యువరాజ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందుల విజయ్ మండల యూత్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్ పాల్గొనడం జరిగింది.వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరియు స్తానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళే విధంగా ప్రతీ ఒక్క సోషల్ మీడియా వారియర్ నిబద్ధతతో పని చేయాలనీ అదే విధంగా ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను కూడా తిప్పి కొట్టే విధంగా ప్రతీ ఒక్క సోషల్ మీడియా వారియర్ పని చేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామాల షోషల్ మీడియా కోఆర్డినేటర్స్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా వెంకటేశ్వరఆలయ ద్వితీయ వార్షికోత్సవం

**పవిత్రాలు సమర్పించిన వేద పండితులు**





**భూపాలపల్లి ఆగస్టు 18 తరంగాలు:** భూపాలపల్లి మంజూరునగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గత రెండు రోజులుగా భక్తి శ్రద్దలతో, ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ ద్వితీయ వార్షికోత్సవ, పవిత్రోత్సవ కార్యక్రమంలో భాగంగా పవిత్రోత్సవ రెండవ రోజు ఉదయం విశ్వక్ సేన పుణ్యాహవాచన, స్వామివారికి నిత్య హోమం, అభిషేకం, పవిత్ర బిమంత్రన, ఉక్త హోమాలు, పవిత్రాల సమర్పణ మరియు తీర్థగోష్టి కార్యక్రమాలను వేద పండితులు శ్రీ భవనారాయణచార్యులు వారి బృందం నిర్వహించారు. అనంతరం వెలగందుల శంకరయ్య సుజాత దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గండ్ర జ్యోతి వెంకట రమణా రెడ్డి కుటుంబ సమ్మేతంగా పాల్గొన్నారు.అదే విధంగా సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



**రాయపర్తి,18 ఆగస్టు, (తరంగాలు):** రాయపర్తి మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ ఆధ్వర్యంలో రాయపర్తి బస్టాండ్ ఆవరణంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిలో గట్టికల్ కాంగ్రెస్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మెరుగు ప్రభాకర్,గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు సంతోష్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్,మాజీ పీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గట్టికల్,మాజీ సర్పంచ్ చెవు కాశినాదం,మండల నాయకులు బైరు వెంకటరాజ్యం,నర్సింల రామ్మూర్తి, నర్సింల కృష్ణ, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధ సహాయంతో
## సర్దార్ సర్వాయి పాపన్న డాక్యుమెంటరీ

**ఖిలాషాపూర్ లో పోస్టర్ ఆవిష్కరణ**




**రఘునాథపల్లి,18(తరంగాలు న్యూస్ )** మొఘల్ రాజులను ఓడించి, గోల్కొండ ఖిలా మీద బహుజన జెండా ఎగరవేసిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతిని జనగామ జిల్లా ఖిలాషాపూర్ లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, హింద్ మజ్దూర్ సభ నాయకులు ఈశ్వర్ ప్రసాద్, గద్దర్ గళం వ్యవస్థాపకులు కొల్లూరు సత్తయ్య, జర్నలిస్ట్ ముద్దం స్వామి ఘనంగా పాపన్నకు నివాళులర్పించారు. తుదిశ్వాస వరకు బహుజన రాజ్యం కోసం పోరు సలిపిన పాపన్న స్ఫూర్తిని కొనసాగించి, ఆయన ఆశయాలను నెరవేర్చాలని పాశం యాదగిరి పిలుపునిచ్చారు. పీడిత కులాలను ఏకం చేసి పోరాటం చేసిన ఛత్రపతి శివాజీ వీరత్వానికి పాపన్న ప్రతీక అన్నారు. జర్నలిస్ట్ ముద్దం స్వామి కృత్రిమ మేధ (ఏఐ-టెక్నాలజీ) సహాయంతో నిర్మిస్తున్న పాపన్న డాక్యుమెంటరీ పోస్టర్ ను ఖిలాషాపూర్ లోని సర్దార్ సర్వాయి పాపన్న కోట వద్ద ఆవిష్కరించారు.ఆకాశ దీపాలు వెలిగించి పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, బహుజన వాదులు. ప్రజాసంఘాల నాయకులు, పాపన్న ఆశయ వారసులు తదితరులు పాల్గొన్నారు

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ పాపన్న

**గోల్కొండ ఖిల్లా పై తెలంగాణ పౌరుషాన్ని చాటిన ధీరుడు సర్దార్ పాపన్న**

**మాజీ ఎంపీపీ స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వై కుమార్ గౌడ్...**




**రఘునాథపల్లి,18(తరంగాలు న్యూస్)** గోల్కొండ కోటపై జెండాను ఎగరవేసిన బహుజన ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపాన్న తన పోరాటాలతో మొగల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిందని మాజీ ఎంపీపీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ వై కుమార్ గౌడ్ అన్నారు.సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కల్లుగీత కుటుంబంలో పుట్టి నాటి మొగల్ చక్రవర్తి వెన్నులో వణుకు పుట్టించిన సామాన్యుడు వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. బహుజన ఆశాదీపం సర్దార్ సర్వాయి పాపన్నను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కోయడ మల్లేష్ మాదిగ,ముసిపట్ల విజయ్, గూడ కిరణ్ కుమార్,బొక్క చంద్రారెడ్డి,కావటి ముత్యాలు, బండి కుమార్,ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కోళ్ల రాజు గౌడ్,మార్కలా మహేందర్ రెడ్డి,మల్కాపురం శ్రీకాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్ష,కార్యదర్శులుగా తోట కిరణ్,జమ్ముల రాజేష్ రెడ్డి**

**అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు18(తరంగాలు) ఖమ్మం:** సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సోమవారం ఏర్పాటైంది.అధ్యక్షుడిగా తోట కిరణ్ (వెలుగు),ప్రధాన కార్యదర్శిగా జమ్ముల రాజేష్ (హెచ్ఎంటీవీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.స్థానిక చెర్రీస్ రెస్టారెంట్ మినీ ఫంక్షన్ హాలులో తాజా మాజీ అధ్యక్షుడు మాదిరాజు సుధాకర్ ఆధ్వర్యంలో పూర్వపు అధ్యక్షులు భీమిశెట్టి రఘు రామారావు (రాము),మొహమ్మద్ షైబుద్దీన్ (షైబు),చీనేని బాలకృష్ణ (బాలు),రామిశెట్టి లక్ష్మణరావు సమక్షంలో ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.కొత్త కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా యనమాల విజయ్,చీపి గంగాధర్,కోశాధికారిగా కాకర్ల జగన్,కొవ్వూరి సాంబశివరావు, సహాయ కార్యదర్శిగా నల్లటి మోహన్,బండి వేలాద్రి, ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి సుధాకర్ గౌరవ సలహాదారులుగా తడికమళ్ల దేవదానం,నరుకుళ్ల రాము,బల్లెం చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా సుధాకర్, రాము, షైబూ, బాలు,లక్ష్మణరావు వ్యవహరించనున్నారు.సత్తుపల్లి ప్రెస్ క్లబ్ కు అధ్యక్షుడిగా ఎన్నికైన తోట కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.పూర్వపు అధ్యక్షుల సలహాలు,సూచనలు తీసుకుంటూ జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడతానన్నారు.ఈ సమావేశంలో కొర్ర బాలాజీ జీడిమల్ల శ్రీనివాస్ బండారు ఉమా,గోదా విష్ణు బాజీ,మీరా ఓబిలిశెట్టి రామారావు పాల్గొన్నారు. సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని పలు రాజకీయ పార్టీల నాయకులు,పట్టణ ప్రముఖులు, అభినందనలు తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమానికి సహకరిస్తాం సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.కొత్తగా ఎన్నికైన సత్తుపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి,నాయకులు గాదె చెన్నకేశవరావు,దొడ్డా శ్రీనివాసరావు,మొహమ్మద్ కమల్ పాషా పాల్గొన్నారు.

## దీప్తి మల్టీ స్పెషాలిటి హాస్పిటల్,కోమల్ డయాగ్నస్టిక్ స్కానింగ్ సెంటర్ ,వెన్నెల పిల్లల హాస్పటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 18, తరంగాలు:** సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ లో నూతనంగా ఏర్పాటు చేసిన దీప్తి మల్టీ స్పెషాలిటి హాస్పిటల్,కోమల్ డయాగ్నస్టిక్ & స్కానింగ్ సెంటర్,వెన్నెల పిల్లల హాస్పటల్ ని ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన మహబూబాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ , మాజీ మున్సిపల్ చైర్మన్ డా భూక్యా ఉమా మురళీ నాయక్,సుదూర ప్రాంతాల నుంచి వైద్య నిమిత్తం వచ్చే నిరుపేద వారికి అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలని, సామాజిక సేవ



సాటి మనిషికి సహాయం చేసే అత్యంత గౌరవప్రదమైన వైద్య వృత్తిలో మరింత అభివృద్ధి చెందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యే కి హాస్పటల్ యాజమాన్యం శాలువాతో



సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం






**రాయపర్తి, 18 ఆగస్టు, (తరంగాలు):** పేద ప్రజల కోసం వీరోచిత పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని రాయపర్తి మండల తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు.సోమవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి గౌడ కుటుంబంలో పుట్టిన సర్దార్ సర్వాయి పాపన్న అప్పుడున్న మొగలాయి సామ్రాజ్యా అక్రమాలను, అన్యాయాలను చూసి నేను చనిపోయిన మంచిదే ఈ వ్యవస్థ మీద పోరాటం చేయాలనే పట్టుదలతో 12 మంది సైనికులతో పోరాటం ప్రారంభించి 12 వేల సైనికులను తయారు చేసుకుని చివరికి గోల్కొండ కోటను జయించి ఆరు నెలలు పరిపాలించిన చరిత్ర సర్వాయి పాపన్నదన్నారు.16వ శతాబ్దంలోనే తెలంగాణ గడ్డపై ఆత్మగౌరవం కోసం పోరాడిన వీర యోధుడు,బహుజనుల కోసం హక్కుల కోసం పోరాడిన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల తెలంగాణ గౌడ సంఘము అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, మైలారం గ్రామ గౌడ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో నిరసన వ్యక్తం చేస్తున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య...




**ఖిలా వరంగల్, ఆగస్టు 18 ( తరంగాలు):** ఎన్నికల కమిషన్ తీరును నిరసిస్తూ ఢిల్లీలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నిరసన వ్యక్తం చేశారు. బిహార్‌లో ఓటర్ల జాబితా విస్తృత సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపిస్తూ.. సోమవారం పార్లమెంట్ భవనం వద్ద నిరసన చేపట్టారు. ఓట్ల దొంగతనం ఆపేయాలంటూ ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ఎంపీ డా. కడియం కావ్య నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ... తమది రాజకీయ పోరు కాదని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు చేస్తున్న యుద్ధమని అన్నారు. దేశంలో ఓట్లను కొల్లగొట్టి బీజేపీకి అనుకూలంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై తాము పోరాడుతున్నామని చెప్పారు.తమకు స్వచ్ఛమైన, నిజమైన ఓటర్ల జాబితా కావాలని డిమాండ్ చేశారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న దానిపై తాము పోరాడుతున్నామని, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ వాస్తవాలను దేశ ప్రజలకు తెలియజేశారని పేర్కొన్నారు. ఓట్ల దొంగతనం ఆగే వరకు మా నిరసన కొనసాగుతుందని ఎంపీ డా.కడియం. కావ్య స్పష్టం చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి

-ఆన్లైన్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరపాలి,
-రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు,
-భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి,
-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు.18,తరంగాలు:** నానో యూరియా వినియోగం పై రైతులకు అవగాహన కల్పించాలని, యూరియా అమ్మకాలు ఆన్లైన్ ద్వారా మాత్రమే జరపాలని, భారీ వర్షాల కారణంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టర్ సూచించారు,సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా, ఇతర ప్రైవేటు షాపుల ద్వారా యూరియా విక్రయించాలని, అవసరం ఉన్నచోట డిమాండ్ కనుగుణంగా యూరియాను తెప్పించడం కోసం ప్రతిపాదనలు పంపామని, అందుకు అనుగుణంగా సంబంధిత మండల స్థాయి అధికారులు రైతు వివరాలు పాసుబుక్, ఆధార్ కార్డ్, ద్వారా ఆన్లైన్ విధానంలో ప్రస్తుతం ఉన్న యూరియాను సరఫరా చేయాలన్నారు, యూరియాను అధిక ధరలకు అసలు విక్రయించకూడదని, కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన సూచించారు,సహకార శాఖ, ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు రైతులకు యంత్రాంగానికి సహకరిస్తూ ఉండాలని సూచించారు,

అనవసర వదంతులను రైతులు అసలు నమ్మవద్దని తెలిపారు, కొంతమంది అక్రమ నిల్వలు చేసినట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, తమ దృష్టికి వచ్చిందని అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, మండల స్థాయిలో టాస్క్ఫోర్స్ కమిటీల ద్వారా నిత్యం ఫర్టిలైజర్ స్ దుకాణాలను తనిఖీ చేయాలని, పి ఓ ఎం ఎస్, ఆన్లైన్, గోడౌన్ నిలువలు సరిపడాలని సూచించారు,

ప్రస్తుతం ఉన్న సేల్స్ వివరాలను స్టాక్ వివరాలను విషయ సూచిక ద్వారా రైతులకు తెలియపరచాలని ఆయన కోరారు, సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను పంపిణీ చేయాలని ఆయన సూచించారు, నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రస్తుతం వేయవలసిన యూరియా ఫర్టిలైజర్స్ గురించి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల ద్వారా ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు యూరియా అమ్మకాలు చేయాలన్నారు, భారీ వర్షాల కారణంగా వరదలు పెరిగే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలని నిత్యం నివేదికలు సమర్పించాలని వంతెనలు, ట్యాంకులు, లో లెవె ల్ కాజ్వేలు, నిత్యం గమనిస్తూ ఉండి ప్రజలకు వరదల వలన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన అన్నారు, వీలైతే టోకెన్ స్మార్ట్ ల ద్వారా అమ్మకాలు జరపాలని సూచించారు, పూర్తిస్థాయిలో యూరియా అమ్మకాలపై పోలీస్ యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పలు సూచనలు చేశారు.సంబంధిత అధికారులు, అన్ని మండలాల నుండి ప్రత్యేక అధికారులు సంబంధిత సిబ్బంది ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

# మల్లేపల్లి గ్రామంలో సమస్యలను పరిష్కరించండి.

ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు.
సిపిఎం. మండల కార్యదర్శి....



**పాలేరు ఆర్సీ, 19 ఆగస్టు (తరంగాలు)** కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని , సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో రామచంద్రరావు, గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ, మల్లేపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని, గ్రామంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని, దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని, డ్రైనేజీలో శుభ్రం చేయకపోవడంతో సైడ్ కాలవలు మురుగు నీరంతా రోడ్లపైకి రావటంతో గ్రామస్తులు తీవ్ర సిబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధిలైట్లు కూడా సరిగ్గా వెళ్ళటం లేదని, విద్యుత్ సమస్య గ్రామాల్లో తీవ్రంగా ఉందని, దీంట్లో ఇండ్లలోనే ఎలక్ట్రికల్ వస్తువులు టివి లు ఫ్రిజ్ లు కాలిపోవడం జరుగుతుందని, గ్రామంలో ఇండ్లలోని చెత్తను సేకరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో రోడ్లపై చెత్తను పెంటదిబ్బలను) పోస్తున్నారని, దీంతో గ్రామంలో రోడ్ల వెంబడి విపరీతంగా చెత్త పేరుకుపోయిందని, శుభ్రం చేయడం లేదని, గ్రామంలో చెత్త ట్రాక్టర్ కూడా తిట్టడం లేదన్నారు..గ్రామంలో ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలకు ఆట స్థలాలను శుభ్రపరచడం లేదని . విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆట స్థలంలో శుభ్రం చేయించాలని, పంచాయతీ కార్యదర్శి గ్రామంలో నివాసం ఉండి, తన సిబ్బందితో పని చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి చీర్ల రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి, మాజీ ఉప సర్పంచ్ మాదాల చిన్న వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

# కోటగుళ్లలో కన్నుల పండుగలా నందీశ్వరుని 2వ వార్షికోత్సవం







-గణపేశ్వరునికి,నందీశ్వరుడి కి రుద్రాభిషేకం
-స్వామివారికి బిల్వార్చన
-శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు

**గణపురం, ఆగస్టు 18 తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం చివరి సోమవారం నందీశ్వరుని రెండవ వార్షికోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ లు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. 2023 ఆగస్టు 18 న నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతుల ఆధ్వర్యంలో నందీశ్వరుని ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం రెండవ వార్షికోత్సవం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం త్రివేణి సంగమం జలాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి నందీశ్వరుని వార్షికోత్సవంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు. ఆలయంలో నందీశ్వరుని ప్రతిష్ఠించిన నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులకు కోటగుళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# గుండు గోపాల్ తండ్రి పార్థివ దేహానికి నివాళులు

డిసిసి ఉపాధ్యక్షులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు.18, తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీలోని కేసముద్రం విలేజ్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు గోపాల్ తండ్రి గుండు సోమయ్య వయస్సు 68 సోమవారం గుండెపోటుతో అకాలంగా మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి గుండు గోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివదేహానికి నివాళులర్పించారు. వీరితోపాటు విలేజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తెరసాల శ్రీనివాస్, కీర్తి సురేందర్, మాసాడి శ్రీను, చిట్ల రవి, మహమూద్ పట్నం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకూబ్, సట్ల శ్రీనివాస్, జాటోత్ రమేష్, బద్రు నాయక్, తదితరులు పరామర్శించడం జరిగింది.

# మిత్రుని కుటుంబానికి చేయూత


స్నేహితుని తల్లికి రూ.15వేలు, క్వింటా బియ్యం అందజేత



**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు.18, తరంగాలు:** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన చీపురు భిక్షపతి ఇటీవల మృతి చెందడంతో ఆయన తల్లికి కేసముద్రం స్టేషన్ జెడ్పీ హైస్కూల్ 2003-04 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.15వేల నగదు, ఒక క్వింటా బియ్యం సోమవారం అందజేశారు. బాల్యమిత్రుడు మృతిచెందడంతో స్నేహితులంతా స్పందించి వృద్ధురాలైన ఆ తల్లికి సహాయాన్ని అందించారు. కొడుకు చనిపోయిన బాధలో ఉన్న ఆ తల్లికి బాల్య మిత్రులంతా ఓదార్పును ఇవ్వడమే కాకుండా మనోధైర్యాన్ని కల్పించారు. స్నేహితున్ని గుర్తుంచుకొని సహాయాన్ని అందివ్వడం పట్ల ఆ బ్యాచ్ విద్యార్థులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఆ బ్యాచ్ కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, ఇటుక, స్టీల్, సిమెంట్ తదితర సామాగ్రి ధరలను నియంత్రించాలి

-బిఎస్పి పార్టీ డిమాండ్



**పాలేరు ఆర్సీ,18 ఆగస్టు (తరంగాలు)** తిరుమలాయపాలెం మండల కేంద్రం లో సోమవారం ప్రజావాణిలో తిరుమలాయపాలెం మండలం బిఎస్పి పార్టీ నాయకులు మండలంలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మాణానికి అవసరమైన ఇసుక ,స్టీల్ ,ఇటుక ,తదితర సామాగ్రి ధరలు విపరీతంగా పెరిగాయని అంతకు ముందు కంటే 50 నుంచి 70 శాతం అధిక ధరలు వసూలు చేస్తున్నారని, వ్యాపారస్తులు సిండికేట్ గా మారి నిరుపేదల ఇండ్లకు అవసరమైన సామాగ్రి ధరలను అమాంతం పెంచారని, వాటిపై అధికారులు సమీక్ష నిర్వహించి. నియంత్రణ చర్యలు చేపట్టి నిరుపేదలు అప్పుల బారిన పడకుండా మంజూరైన,రూ. 5 లక్షల్లోనే ఇంటి నిర్మాణం పూర్తయ్యే విధంగా తగు చర్యలు చేపట్టాలని మండల అధికారులకు బిఎస్పి పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మట్టే నాగేశ్వరరావు, మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకముందు ఇసుక ధర 3500 ఉండగా ఇప్పుడు అది అమాంతం రూ.7000/-లి నుంచి రూ.8000 /-వేల రూపాయలు వ్యాపారస్తులు వసూలు చేస్తున్నారని, స్టీల్ ధర 36000 ఉన్న ధర 51 నుంచి 53000 వరకు పెంచారని,ఇటుక ధర 9000 నుంచి 16 వేల వరకు పెంచారని. ఇది సామాన్యుడు భరించే స్థాయిలో లేదని ఇదేవిధంగా ధరలు ఉంటే ఐదు లక్షల్లో ఇంటి నిర్మాణం అసాధ్యమని , ప్రభుత్వం వీటి ధరలపై నియంత్రణ విధించి నిరుపేదలకు ఐదు లక్షల్లోనే ఇంటి నిర్మాణం పూర్తయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే , అసెంబ్లీ నాయకులు పల్లెల రాజేంద్రప్రసాద్ , పోలిపొంగు నాని మహారాజ్. మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గద్దె బాబు



**ఖిలా వరంగల్,ఆగస్టు 18(తరంగాలు):** గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ స్తంభంపల్లికి చెందిన మంద సునిత-సాంబయ్య నూతన గృహప్రవేశం సోమవారం జరిగింది. ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కార్పొరేటర్ గద్దె బాబు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబిరి బాబు రావు,లకిడె రామారావు,జెండా రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## గుండు సోమయ్యకు నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి



**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు. 18, తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండు గోపాల్ తండ్రి గుండు సోమయ్య అనారోగ్యంతో మృతి చెందిగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి.వారితో పాటు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బండారు దయాకర్,కూరెల్లి సతీష్,వేముల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, కటం రామ్ రెడ్డి,సంకేపెల్లి చిన్న రెడ్డి,కనుకుల రాంబాబు,మహేష్, కముటం సురేందర్, కొంతం కోటి తదితరులు ఉన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

### జనగామ జిల్లా సర్వాయి పాపన్న పేరు పెట్టాలి



**రఘునాథపల్లి,18 (తరంగాలు న్యూస్)**



రఘునాథపల్లి మండలం ఖిలాసషాపురం గ్రామంలో ఈరోజు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 375వ, జయంతి ఉత్సవాలు మండమీది వెంకన్న అధ్యక్షతన ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆత్మీయ అతిథులుగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ మారుజోడు రాంబాబు మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీటీసీలు,అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కే,జ్యోతి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ గౌడ సంఘం సామూహిక భవనానికి నిధులు మంజూరు చేశారు. భవన నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ చేసారు.ప్రభుత్వం తరపున ఖిలాషాపురం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ , బాల్నె రాజయ్య, బండ నీది కుమార్,గడ్డం అంజయ్య, బాల్నె వెంకటేశ్వర్లు,రంగు మురళి దూడల కుమార్, భీమగగోని చంద్రయ్య, మీసాల యాదగిరి, బాల్నె విద్యాసాగర్, మీసాల సుధాకర్,మీసాల శేఖర్,నాసగోని పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి లో దరఖాస్తు చేసుకున్న
# భూ సమస్యలు పరిష్కరించాలి

**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 18,(తరంగాలు):** భూభారతి సదస్సులను దరఖాస్తు చేసుకున్న రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజేష్ కు భూ సమస్యలు పరిష్కరించాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. మాట్లాడుతూ గత ప్రభుత్వాలు భూ సమస్యలు గద్దర్గోళంగా ఉండేవి, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే భూ సమస్యల పరిష్కరిస్తామని, ధరణిని ఎత్తివేస్తాము గొప్పలు చెప్పి, నేటి వరకు భూభారతిలో దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలు పరిష్కరించండి ఆవేదన వ్యక్తం. దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని



డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకొని ఇన్ని నెలలైనా ప్రభుత్వం పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే భూ సర్వే నిర్వహించి, భూభారతిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా భూ సమస్యలు పరిష్కరించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. భూభారతి సదస్సులో దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్న, దరఖాస్తుల ఇప్పటివరకు కదిలిక లేకపోవడం దారుణం అన్నారు. వెంటనే దరఖాస్తు చేసుకున్న వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కాట సుధాకర్, నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్ ,వేల్పుల పెద్ద రాములు,వేల్పుల చిన్న రాములు, ప్రభాకర్, ఎర్ర రవి, వెంకటేశం ,పల్లెపాటి బుచ్చిరెడ్డి, కుల్ల గట్టయ్య, మామిడి సీనయ్య, వడ్లకొండ రాజు, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**సంగెం ఆగస్టు 18( తరంగాలు)** మండలంలోని నల్లబెల్లి, బాలునాయక్ తండా, నార్లవాయి, ముమ్మిడివరం, మొండ్రాయి, గొల్లపల్లి, పల్లార్ గూడ, విఆర్ఎన్ తండా, పోచమ్మ తండా, వంజరపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీల పదవీకాలం ముగిసి 20 నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం దారుణమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలు అని చెప్పి ఒకటీ అమలు చేయకుండా అమలు కాని హామీలతో గద్దెనెక్కి ఇప్పుడు వాటిని విస్మరించారని అన్నారు. రైతుబంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, పింఛన్లు, స్కూటీలు, మహిళలకు 2500, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సబ్సిడీ ఇస్తామని



చెప్పి ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు. ఇప్పటికిప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోతారనే భయంతోనే ఎన్నికలు పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణలో గ్రామాల అభివృద్ధికి కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలనీ అన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పుడు యూరియా కోసం రైతులు ఇబ్బంది పడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బస్తా యూరియా కోసం రైతులు తిప్పలు పడుతున్నారని అన్నారు. మన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సమాయత్తమై, సమిష్టిగా పనిచేసి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మన సత్తా చాటాలని అన్నారు.కష్ట కాలంలో పార్టీని వదిలేసి వేరే పార్టీలో చేరిన వారిని తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి,మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య,సంగెం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, సమన్వయ కమిటీ సభ్యులు పూజారి గోవర్ధన్,కక్కెర్ల సదానందం,మన్సూర్ అలీ,యూత్ నాయకులు పెండ్లి పురుషోత్తం రెడ్డి,బొమ్మల శంకర్, పోశాల ప్రవీణ్,తోట ప్రభాకర్,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ దవాఖాన ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళీ నాయక్..

-సిజేరియన్ వార్డు లో బాలింతలతో క్షేమ,బాగు పై మాటమంతి..
-నార్మల్ డెలివరీ ల సంఖ్య పెంచాలని వైద్యులకు ఆదేశాలు..
-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచన..
-ప్రజలను ఇబ్బందులు గురి చేస్తే ఉద్యోగాలు పోతాయని హెచ్చరిక..
-ఇది ప్రజా ప్రభుత్వం.. ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తే సహించేది లేదు..
-అర్థోపెడిషియన్ డాక్టర్లు నిర్లక్షం చేస్తే సహించేది లేదు...

**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 18,తరంగాలు:** సోమవారం మహబూబాబాద్ జిల్లా లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.వివిధ గ్రామాల నుండి,తండాల నుండి వైద్య నిమిత్తం వచ్చిన రోగుల తో ఆయనమాట్లాడారు.దవాఖాన లో ఏదైనా సమస్య



ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపాడు. సిజేరియన్ లను తగ్గించి, నార్మల్ డేలవరిలను పెంచాలని వైద్యులకు సూచించారు.మహబూబాబాద్ మండలం కొమ్ము గూడెం గ్రామానికి చెందిన నవ్య అనే మహిళ పండంటి మగ బిడ్డ కు జన్మను ఇవ్వగా ఆమె తో మాట్లాడి ఆరోగ్యం పై అరా తీశాడు.పేదల కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ,కాబట్టి రేవంత్ అని పేరు పెట్టాలని కోరారు.సీజనల్ రోగాల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలను ఇబ్బందులు గురి చేస్తే ఉద్యోగాలు పోతాయని వైద్యులను హెచ్చరించారు.ప్రభుత్వ ఏరియా దవాఖానలో అర్థోపెడిషియన్ గా విధులు



నిర్వర్తించాల్సిన లాకవత్ వెంకట్ కు మెడికల్ కాలేజ్ కు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా ఇవ్వడం పట్ల పేషంట్ లు రావడం లేదని,ప్రయివేట్ ఆసుపత్రికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. 101 పేద ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఆరోగ్య శ్రీ 10 లక్షల పెంచి, రేవంత్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని నిరూపించిందని అన్నారు.ఫీవర్ పేషంట్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**-రాణా ప్రతాప్ రెడ్డి**

**నర్సంపేట ఆగస్టు 19 తరంగాలు:** రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు నియోజకవర్గం లోని నెక్కొండ మండలం రక్మి తండాకు చెందిన పదిమంది యువకులు సోమవారం బిజెపిలో చేరారు వీరికి రాణా ప్రతాప్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాలోతు ప్రవీణ్ మాలోతు ధర్మసాగర్ మాలోతు నవీన్ భాస్కర్ చరణ్ హరికృష్ణ మాలోతు సంతోష్ మహేష్ హరి లు ఉన్నారు. ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు రాబోయే



స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బిజెపి జెండా ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు నాయిని అనూష అశోక్ కాసుల రంజిత్ ఉపాధ్యక్షుడు దామచర్ల రామారావు ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి రావుల వెంకన్న మల్లేష్ తో పాటు తదితరులు ఉన్నారు.

## డిలీటైన ఓటర్ల పేర్లు వెల్లడించిన ఈసీ




**న్యూఢిల్లీ ఆగస్టు 19 తరంగాలు**
బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ కింద 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అయితే ఆ 65 లక్షల మంది ఓటర్ల పేర్లను ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం రిలీజ్ చేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ ఓటర్ల జాబితాను రిలీజ్ చేశారు. ఆగస్టు 19వ తేదీలోగా డిలీట్ అయిన పేర్లను వెల్లడించాలని సుప్రీం ఆదేశించింది. ఆగస్టు 22వ తేదీలోగా ఆ నివేదికను కోర్టు ముందు సమర్పించాలని సుప్రీం పేర్కొన్నది. సవరించిన ఓటర్ల జాబితాలో.. ఆబ్‌సెంట్, షిఫ్ట్, డెడ్ ఓటర్లు ఉన్నారు. ఏఎస్డీ జాబితాను రోహతాస్, బెగుసురాయి, అర్వాల్ పోలింగ్ బూత్‌ల్లో ప్రదర్శించినట్లు బీహార్ సీఈఓ తెలిపారు.

## భారత్, పాక్‌లపై ఒక కన్నేసి వుంచాం

**అమెరికా విదేశాంగ మంత్రి వ్యాఖ్యలు**



**వాషింగ్టన్ ఆగస్టు 19 తరంగాలు**
కాల్పుల విరమణ ఏ సమయంలోనైనా విచ్ఛిన్నం కావడానికి అవకాశాలు వుంటాయని, అందువల్ల ప్రతిరోజూ భారత్, పాకిస్తాన్‌ల మధ్య, కంబోడియా, థాయిలాండ్‌ల మధ్య ఏం జరుగుతోందో ఒక కన్నేసి వుంచామని అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో వ్యాఖ్యానించారు. మూడున్నరేళ్ల సుదీర్ఘ యుద్ధం అనంతరం రష్యా, ఉక్రెయిన్ మధ్య శాశ్వత కాల్పుల విరమణ గురించి తాము ఆలోచించడం లేదని, ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా యుద్ధం గురించి ప్రస్తావన రాకుండా శాంతి ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టి పెట్టామని ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. గత శుక్రవారం పుతిన్‌తో సమావేశమైనప్పుడు ట్రంప్ భారత్, పాక్‌ల మధ్య యుద్ధం ఆపడం గురించి గంటల వ్యవధిలోనే చాలాసార్లు చెప్పారు.

## సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు.18, తరంగాలు:**
కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్, సర్దార్ పాపన్న గౌడ్ యొక్క త్యాగస్ఫూర్తి, పోరాట పటిమ, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను విద్యార్థులకు సవివరంగా వివరించారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రజల గర్వకారణమని, ఆయన ఆలోచనలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని జయంతి వేడుకలకు ప్రత్యేకతను చేకూర్చారు.

## దశదిన కర్మ కు హాజరైన రాణా ప్రతాప్



**నర్సంపేట ఆగస్టు 19 తరంగాలు**
నర్సంపేట పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు ఠాకూర్ రవీందర్ సింగ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం జరిగిన దశదినకర్మకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై రవీందర్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గూడూరు సందీప్ నర్సంపేట రూరల్ అధ్యక్షుడు అంబేద్కర్ సీనియర్ నాయకులు వల్లాజీ నరేందర్ ఠాకూర్ శివంజన్ సింగ్ ముత్యాల శ్రీనివాస్ కాసుల నాగేంద్రబాబు కందగట్ల నాగరాజు విజయ్ సింగ్ నరేష్ నిశాంత్ తప్పెట్ల సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్..


## అలాస్కా భేటీపై నేతల చర్చ..!



**న్యూఢిల్లీ ఆగస్టు 19 తరంగాలు**
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ట్రంప్‌తో అలాస్కాలో జరిగిన సమావేశం గురించి ప్రధాని మోదీకి వివరించారు. ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా పుతిన్‌తో జరిగిన సంభాషణ గురించి వెల్లడించారు. ట్రంప్‌తో జరిగిన సమావేశం గురించి సమాచారాన్ని తెలియజేసినందుకు పుతిన్‌కు మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంలో భారత్ అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తుందని.. రాబోయే రోజుల్లో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆగస్టు 15న అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఈ భేటీలో కాల్పుల విరమణపై చర్చించారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ అమలుపై ఏకాభిప్రాయానికి రాలేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం భారతదేశంపై 50 శాతం సుంకం విధించిన సమయంలో సమావేశం జరిగింది. సుంకాలపై భారత్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. అగ్రరాజ్యం చర్యలు అన్యాయం, అసంబద్ధమని పేర్కొంది. అయితే, జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. రష్యా అధ్యక్షుడు, ప్రధాని మోదీ మధ్య జరిగిన సంభాషణలను పరిశీలిస్తే.. అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా రష్యా భారత్‌తోనే ఉందని స్పష్టంగా తెలుస్తున్నది. పుతిన్-ట్రంప్ సమావేశం భారత్‌పై ప్రభావం అసంపూర్ణంగా ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం భారత్‌పై తాను విధించిన 25 శాతం అదనపు సుంకం ప్రభావం కనిపించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక సందర్భాల్లో చెప్పారు. పుతిన్-ట్రంప్ మధ్య చర్చలు ఎలాంటి ఫలితాలను ఇవ్వకపోతే.. భారత్ మరిన్ని సుంకాలకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో అలాస్కా సమావేశం తర్వాత భారతదేశం అతిపెద్ద ఎగుమతి కేంద్రం (అమెరికా)తో వాణిజ్య వివాదం మరింత కొనసాగే అవకాశం ఉంది. అయితే, డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఒక ప్రశ్నకు సమాధానంగా భారత్‌పై మరిన్ని సుంకాలు విధించాల్సి వస్తే.. తాను ఖచ్చితంగా చేస్తానని, అలా చేయాల్సిన అవసరం లేకపోవచ్చునని పేర్కొన్నారు.

## ఐఇడి పేలి జవాన్ మృతి

**-ముగ్గురికి తీవ్ర గాయాలు**




**రాయ్‌పూర్ ఆగస్టు 19 తరంగాలు**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా భోపాల్‌పట్నం పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని ఉల్లూర్ సమీప అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలడంతో ఓ జవాన్ ప్రాణం కోల్పోయారు. ముగ్గురు డిఆర్‌జి సైనికులు తీవ్రంగా గాయపడ్డారని జిల్లా ఎస్‌పి జితేంద్ర యాదవ్ తెలిపారు. మరణించిన డిఆర్‌జి జవాన్ దినేష్‌నాగ్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. బస్తర్ ఐజి సుందర్‌రాజ్, పోలీసు అధికారి కమ్లోచన్ కశ్యప్, పోలీసు అధికారులు నివాళి అర్పించారు. జవాన్ కుటుంబాన్ని ఓదార్చారు. అన్ని విధాలుగా సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. గాయపడిన జవాన్లకు చికిత్స కొనసాగుతోంది.

## డిసెంబరు 28న మయన్మార్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం!

**యాంగాన్**
మయన్మార్‌లో ఎన్నికల ప్రక్రియ డిసెంబరు 28న ప్రారంభమవుతుందని జుంటా సోమవారం ప్రకటించింది. దేశంలో అంతర్యుద్ధం జరుగుతూ చాలాభాగం ఆర్మీ నియంత్రణలో కూడా లేకుండా పోతోంది. అటువంటి సమయంలో ఈ ఎన్నికల గురించి మాట్లాడడాన్ని ఒక నాటకంగా అంతర్జాతీయ పర్యవేక్షకులు పరిగణిస్తున్నారు. సైనిక పాలన కొనసాగించడానికి ఇదొక ఎత్తుగడ అని వ్యాఖ్యానిస్తున్నారు. బహుళ పార్టీ ప్రజాతంత్ర సాధారణ ఎన్నికల తొలి దశ డిసెంబరు 28 ఆదివారం ప్రారంభమవుతుందని మయన్మార్ యూనియన్ ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఆ రెండిటిపై ఆశలు వదులుకో..!

**యుద్ధాన్ని ఆపాలా? వద్దా? అనేది నీ చేతుల్లోనే ఉంది..**




**న్యూఢిల్లీ ఆగస్టు 19 తరంగాలు**
శ్వేత సౌధంలో సమావేశానికి ముందే ఉక్రెయిన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకిచ్చాడు. రష్యాతో శాంతి ఒప్పందం చేసుకుంటే యూరోపియన్ దేశాలు ఉక్రెయిన్‌కు నాటో తరహా భద్రతను కల్పించేందుకు సుముఖంగా ఉన్నాయనే వార్తల్ని తోసిపుచ్చారు ట్రంప్. తన ప్రత్యేక రాయబరి స్టీవ్ విట్కోఫ్ ప్రకటించిన కాసేపటికే అమెరికా అధ్యక్షుడు బాంబ్ పేల్చారు. నాటో సభ్యత్వం, క్రిమియా.. ఈ రెండిటిపై ఆశలు వదిలేసుకోవాలని జెలెన్‌స్కీకి ట్రంప్ సందేశం పంపారు. అంతేకాదు రష్యాతో యుద్ధాన్ని ఆపాలా? కొనసాగించాలా? అనేది నీ చేతుల్లోనే ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడికి.. అమెరికా ప్రెసిడెంట్ తేల్చి చెప్పారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తలచుకుంటే రష్యాతో యుద్ధాన్ని వెంటనే నిలిపివేయవచ్చు. ఒకవేళ ఆయన యుద్ధాన్ని కొనసాగించాలనుకుంటే అదే విధంగా చేయవచ్చు. అయితే.. యుద్ధం ఎలా మొదలైందో ఓసారి గుర్తు చేసుకోవాలి. అంతేకాదు 12 ఏళ్ల క్రితం అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా అప్పగించిన క్రిమియాను ఉక్రెయిన్ దక్కించుకోదు. అలానే నాటో సభ్యత్వంపై కూడా ఆ దేశం ఆశలు వదులుకోవాలి. ఎందుకంటే కొన్ని విషయాలు ఎప్పటికీ మారవు' అని ట్రంప్ ట్వీట్‌లో పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో వైట్‌హౌస్‌లో సోమవారం పెద్ద సమావేశం జరుగనుంది. యూరోపియన్ దేశాలకు చెందిన పలువురు నాయకులు ఈ భేటీకి హాజరు కానున్నారు. వాళ్లందరికీ ఆతిథ్యం ఇవ్వడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నా అని ట్రంప్ వెల్లడించారు.

# ప్రశ్నలు అడిగితే ఎదురుదాడా?

**-సమాధానమివ్వకుండా రాజకీయ పార్టీలకు ప్రశ్నలా?**
**-బీజేపీ ప్రతినిధిగా సీఈసీ మాట్లాడుతున్నారు**
**-జ్ఞానేష్ కుమార్ తన బాధ్యతల నుంచి పారిపోతున్నారు : ప్రతిపక్షాలు**



**న్యూఢిల్లీ ఆగస్టు 19 తరంగాలు**
బీహార్ ఎస్‌ఐఆర్, ఓట్ల దొంగతనం, ప్రతిపక్షాలపై సీఈసీ వ్యాఖ్యలను నిరసిస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. సోమవారం లోక్‌సభను స్పీకర్ ఓంబిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష ఎంపీలు ప్లకార్డులు పట్టుకుని వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. ఎస్‌ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని, ఓటు చోరీ ఆపాలని పెద్దపెట్టున నినాదాల హొరెత్తించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. సభ్యులు నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు దూసుకురావడంపై లోక్‌సభ స్పీకర్ మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించకుండా ఉండాలని కోరారు. సభను ఉద్దేశించి బిర్లా మాట్లాడుతూ.. 'మీరు నినాదాలు చేస్తున్న ఎనర్జీతో ప్రశ్నలు అడిగితే, అది దేశ ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడకు పంపలేదు ప్రభుత్వ ఆస్తులను నాశనం చేసే అధికారం ఏ సభ్యునికీ లేదని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నా. అదే సమయంలో హెచ్చరిస్తున్నా' అని అన్నారు. ఎంపీల తీరు ఇలాగే కొనసాగితే, తాను 'నిర్ణయాత్మక నిర్ణయం' తీసుకోవలసి ఉంటుందని స్పీకర్ హెచ్చరించారు. వెంటనే సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన మధ్యే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఐఐఎం సవరణ బిల్లు, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి జన విశ్వాస్ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఇందులో జన విశ్వాస్ సవరణ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించారు. వెంటనే సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన మధ్యే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో దేశ తొలి వ్యోమగామి శుభాన్షు శుక్లా- 2047 నాటికి విక్షిత్ భారత్ కోసం అంతరిక్ష కార్యక్రమం కీలక పాత్ర' అనే అంశంపై చర్చను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రారంభించారు. 2040 నాటికి భారత వ్యోమగామి చంద్రుడిపై కాలుమోపి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష యాత్ర ప్రణాళికలో భాగంగా తొలుత 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. 'వ్యోమ్మిత్ర' అనే రోబోటిక్ మిషన్ ద్వారా ఈ ప్రయోగాన్ని చేపట్టనున్నట్టు తెలిపారు. అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. ఇటు రాజ్యసభలోనూ అదే పరిస్థితి నెలకొంది. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ సభ్యులు లేవనెత్తిన అంశాలను చర్చించాలని రూల్ 267 కింద ఇచ్చిన నోటీసులను తిరస్కరించారు. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ఇండియన్ పోర్ట్స్ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. అనంతరం సభను నేటికి వాయిదా వేశారు.




## ఘాటి కొత్త అప్‌డేట్ ఇచ్చిన మేకర్స్

### భుజాలపై మూటలు మోసుకెళ్తున్న అనుష్క..

టాలీవుడ్ బ్యూటీ అనుష్కా శెట్టి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి. క్రిష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా మేకర్స్ మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. దస్సోరా సాంగ్‌ను ఆగస్టు 20న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు కొత్త లుక్ విడుదల చేశారు.విక్రమ్ ప్రభు, అనుష్క తమ భుజాలపై భారీ మూటలు మోస్తూ కొండలపై నుంచి వస్తున్న లుక్ పాటపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ పాటను నాగవెల్లి విద్యాసాగర్ కంపోజ్ చేశాడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏప్రిల్‌లోనే విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోన్న నేపథ్యంలో నిరాశ చెందుతున్న అభిమానులు, ఫాలోవర్లు ప్రమోషన్స్‌ను వేగవంతం చేయాలని అనుష్క టీంకు రిక్వెస్ట్‌లు పెడుతున్నారు.ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.

## నాకు ఆ అలవాటు ఉంది..


### ఒత్తిడిలో ఉన్నప్పుడు మాత్రమే అంటున్న సంయుక్త..

సంయుక్త మీనన్.. తెలుగులో గోల్డెన్ బ్యూటీగా క్రేజ్ సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ వయ్యారి.. ఫస్ట్ మూవీతోనే సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత తెలుగులో సార్, విరూపాక్ష చిత్రాల్లో నటించి మెప్పించింది.అందం, అభినయంతో అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్న ఈ వయ్యారి.. మొదటి సినిమాతోనే అందరిని కట్టిపడేసింది. తెలుగులో ఆమె నటించిన సినిమాలన్నీ సూపర్ హిట్స్ అయ్యాయి. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఇప్పటికీ అంతగా అవకాశాలు రావడం లేదు. కేవలం చేతిలో ఒక్క సినిమాతోనే నెట్టుకోస్తుంది.నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న స్వయంభు చిత్రంలో నటిస్తుంది. ఇందులో నభా నటేశ్ సైతం కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా కాకుండా సంయుక్త చేతిలో మరో సినిమా లేదు. అలాగే ఈ బ్యూటీకి మరిన్ని ఆఫర్స్ కూడా రావడం లేదు. దీంతో ఇప్పుడు ఈ అమ్మడు ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది.ప్రస్తుంత సోషల్ మీడియాలో తెగ యాక్టివ్ గా ఉంటున్న సంయుక్త.. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. స్వయంభు సినిమా కోసం సంయుక్త హార్స్ రైడింగ్ నేర్చుకున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే మొన్నామధ్య సంయుక్త మాట్లాడుతూ.. తనకు మద్యంసేవించే అలవాటు ఉందని తెలిపింది.ఒత్తిడిగా అనిపించినప్పుడలా మద్యం తీసుకుంటాను అని తెలిపింది. రోజూ మద్యం తీసుకోను.. ఒత్తిడి, ఆందోళన అనిపించినప్పుడే కొద్దిగా తీసుకుంటా అని తెలిపింది సంయుక్త. ఈ కామెంట్స్ ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ కామెంట్స్ పై నెటిజన్స్ రకరకాలుగా స్పందిస్తున్నారు.



## బేబమ్మ అందాలతో అదరగొట్టిందిగా..

కృతి శెట్టి తెలుగు, తమిళ సినిమాల్లో పని చేస్తూ బిజీగా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్. చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది.ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. కృతిశెట్టికి 2021లో వచ్చిన తెలుగు చిత్రం ఉప్పెనతో గుర్తింపు లభించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి విజయం సాధించింది.బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కిన ఉప్పెన సినిమా భారీ విజయాన్ని అందుకుంది. అలాగే ఈ సినిమాలో కృతిశెట్టి నటనకు ప్రశంసలు అందాయి. ఆ తర్వాత ఆమె శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు వంటి చిత్రాల్లో నటించి వరుస విజయాలతో హ్యాట్రిక్ సాధించింది. అయితే, ఆ తర్వాత ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, కస్టడీ, మనమే వంటి కొన్ని చిత్రాలు కమర్షియల్ గా నిరాశపరిచాయి. దీంతో తెలుగులో కృతిశెట్టికి అవకాశాలు తగ్గాయి.ప్రస్తుతం ఈ చిన్నది తమిళ సినిమాలపై దృష్టి సారించింది. మూడు తమిళ ప్రాజెక్టుల్లో నటిస్తోంది. ప్రస్తుతం ఈ చిన్నది ప్రదీప్ రంగనాథ్ సరసన ఓ సినిమాలో నటిస్తుంది. లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాకు విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నారు.ఇక కృతిశెట్టి సినిమాల స్పీడ్ తగ్గించేసింది. కెరీర్ బిగినింగ్ లో వరుస సినిమా ఆఫర్స్ అందుకున్న ఈ చిన్నది. ఆతర్వాత ఆఫర్స్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎదురైంది. ఉప్పెన సినిమా, బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ సినిమాతర్వాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. ప్రస్తుతం సినిమాలతో కంటే సోషల్ మీడియాతో బిజీగా మారిపోయింది ఈ చిన్నది.



## రాజమౌళి చేతుల మీదుగా విడుదలైన రావు బహదూర్ టీజర్..

### ఆసక్తి రేపుతున్న డైలాగ్స్




టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఎన్నో సినిమాలలో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించార . బ్లఫ్ మాస్టర్ సినిమా తర్వాత ఆయన నటనకు చాలామంది ఫిదా అయ్యారు. ఇటీవల జీబ్రా చిత్రంతో ఆకట్టుకున్న సత్యదేవ్ ఇప్పుడు రావు బహదూర్ అనే చిత్రంతో మరింత వినోదం పంచబోతున్నాడు. ఆయన నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తున్న వారికి ఈ మూవీ సమాధానం చెప్పేల కనిపిస్తుంది. "రావు బహదూర్" అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్ పూర్తిగా భిన్నమైన లుక్‌లో కనిపించాడు.ఇటీవల విడుదలైన పోస్టర్‌ని చూసి ఇది ఫాంటసీ డ్రామా కానుందా? అనే ఆసక్తి కలుగుతుంది. ఈ చిత్రాన్ని కేరాఫ్ కంచరపాలెం దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు."అనుమానం పెనుభూతం" అనే లైన్‌ను హైలైట్ చేస్తున్న నేపథ్యంలో ఇందులో ఊహించని ట్విస్ట్‌లు ఉంటాయని అర్థమవుతుంది.తాజాగా మూవీ టీజర్ రాజమౌళి చేతుల మీదుగా విడుదల చేశారు. టీజర్.. నాకు అనుమానం అనే భూతం పట్టిందనే ఆసక్తికర డైలాగ్‌తో ప్రారంభమైంది. సన్నివేశాలు ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. సైకలాజికల్ డ్రామాగా దీనిని తీర్చి దిద్దినట్టు టీజర్ చూస్తుంటే తెలుస్తుంది. వచ్చే సమ్మర్‌కి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రం ద్వారా సత్యదేవ్ నుంచి ప్రేక్షకులు కోరుకునే కొత్తదనం మళ్ళీ ఆయనలో చూడబోతున్నామని, మహేశ్వర ఉగ్రరూపస్య తరహా ఇంపాక్ట్‌ను వెంకటేష్ మహా మళ్ళీ అందించబోతున్నాడని అనిపిస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీచక్ర ఎంటర్టైన్మెంట్స్, ఏ ప్లస్ ఎస్ సినిమాస్ నిర్మిస్తుండగా, సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ సమర్పిస్తున్నారు. 'రావు బహదూర్' అనేది ఓ రాజవంశం నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ డ్రామా. దీనికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, ఎడిటింగ్ వెంకటేష్ మహానే చేశారు. స్మరణ్ సాయి సంగీతం సమకూరుస్తుండగా.. కార్తీక్ పర్మార్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్న ఈ చిత్రానికి దినేష్ యాదవ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**